manachourasta
# మన చౌరాస్తా
The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 178 | బుధవారం | 11.12.2024

# గుచ్చుకుంటున్న గులాబీలు

## జనగామ బీఆర్ఎస్‌లో వర్గ పోరు

- పార్టీ పట్టణ అధ్యక్షుడు సురేశ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జమున మధ్య వాగ్వాదం
- నెట్టుకున్న ఇరువర్గాలు..
- అడ్డుకున్న పోలీసులు

జనగామ బీఆర్ఎస్‌లో వర్గ విబేధాలు బయట పడ్డాయి. పార్టీ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున వర్గాలుగా వీడి ఒకరిపై ఒకరు వాగ్వాదం చేసుకున్నారు. ఇరువర్గాలు నెట్టుకుని గొడవకు దిగగా పక్కనే ఉన్న పోలీసులు అడ్డుకుని పరిస్థితిని చక్కదిద్దారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చేపట్టిన నిరసన కార్యక్రమంలో వర్గపోరు బహిర్గతం కావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

*- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి*

2





## స్టూడెంట్ల హెల్త్‌పై
# శ్రద్ధ పెట్టాలి


- విద్యార్థులందరికీ స్క్రీనింగ్ జరగాలి
- యాక్షన్ ప్లాన్‌ను రూపొందించుకోవాలి
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

3 లో



General News

# గుచ్చుకుంటున్న గులాబీలు



## జనగామ బీఆర్ఎస్‌లో వర్గ పోరు

**జనగామ బీఆర్ఎస్‌లో వర్గ విభేధాలు బయట పడ్డాయి. పార్టీ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున ఇరువర్గాలుగా వీడి ఒకరిపై ఒకరు వాగ్వాదం చేసుకున్నారు. ఇరువర్గాలు నెట్టుకుని గొడవకు దిగారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చేపట్టిన నిరసన కార్యక్రమంలో వర్గపోరు బహిర్గతం కావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.**

*- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి*

- **పార్టీ పట్టణ అధ్యక్షుడు సురేశ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జమున మధ్య వాగ్వాదం**
- **నెట్టుకున్న ఇరువర్గాలు..**
- **అడ్డుకున్న పోలీసులు**

**జనగామ బీఆర్ఎస్‌లో** వర్గ విబేధాలు బయట పడ్డాయి. పార్టీ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున ఇరు వర్గాలుగా వీడి ఒకరిపై ఒకరు వాగ్వాదం చేసుకున్నారు. సోమవారం తెలంగాణ సచివాలయం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసిన విషయం తెలిసిందే.. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవమనపరిచారని ఆ పార్టీ నేతలు మంగళవారం నిరసన పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా గతంలో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన తెలంగాణ విగ్రహాలకు క్షీరాభిషేకం చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపు మేరకు బీఆర్ఎస్ లీడర్లు చౌరస్తాలో తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసేందుకు రెడీ అయ్యారు. అయితే మున్సిపల్ చైర్‌పర్సన్ జమున ఆధ్వర్యంలో లీడర్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే సమయంలో అక్కడు వచ్చిన బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి తాను లేకుండా కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని చైర్‌పర్సన్ జమునను నిలదీశారు. దీంతో ఇరు వర్గాల మధ్య లొల్లి మొదలైంది. ఒకరిని ఒకరు నువ్వెంత.. అంటే నువ్వెంత అంటూ తిట్టుకుంటూ నెట్టుకున్నారు. అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులు వచ్చి



వారిని సముదాయించి పంపించారు.

### 'పల్లా' ప్రసన్నం కోసం..

జనగామలో బీఆర్ఎస్ సెకండ్ క్యాడర్ లీడర్లలో వర్గపోరు నివురుగప్పిన నిప్పులా ఉన్నట్టు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు మందుకు బీఆర్ఎస్ కొందరు లీడర్లు ప్రస్తుత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని వ్యతిరేకించి అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి మద్దతు తెలిపిన విషయం అందరికీ తెలిసిందే.. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కోసం 'పల్లా గో బ్యాక్' అంటూ నిరసనలు కూడా చేపట్టారు. అయితే ఊహించని రీతిలో పల్లాకు ఎమ్మెల్యే టికెట్ దక్కడంతో ముత్తి రెడ్డి అధినేత కేసీఆర్ ఆదేశాలతో సైలెంట్ అయిపోయాడు. దీంతో ముత్తిరెడ్డి కోసం పనిచేసిన లీడర్ల నోట్లో ఎలక్కాయ పడ్డట్టు అయ్యింది. ఇక ఎమ్మెల్యేగా పల్లా విజయం సాధించడంతో వారికి ఆయన వద్దే పనిచేయాల్సిన పరిస్థితి ఎదురైంది. ఈ క్రమంలో అప్పటి వరకు వ్యతిరేకించిన వారంతా 'పల్లా' జపాన్ని అందుకున్నారు. అంతే నాటి నుంచి ఎమ్మెల్యే పల్లాను ప్రసన్నం చేసుకునేందుకు ఒక్కొక్కరూ ఒక్కో తీరు పాట్లు పడుతూనే ఉన్నారు. అయితే అప్పటికే పల్లా వద్ద పనిచేస్తున్న లీడర్లు తర్వాత వచ్చిన వారి అతి వినయాలు చూసి మండిపోతున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో వారి మధ్య వర్గపోరు మొదలైనట్టు పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నారు. ఇక మంగళవారం నిర్వహించిన క్షీరాభిషేకం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరు కాకపోవడంతో ప్రోగ్రామ్‌ను తమే నిర్వహించామంటూ చెప్పుకునేందుకు సదరు లీడర్లు పోటీ పడినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో పార్టీలో ఉన్న వర్గపోరు బయట పడి చౌరస్తాలో తిట్ల పురాణానికి తెరలేచిందని పార్టీ వర్గాలు అంటున్నాయి.



Local News



# స్టూడెంట్ల హెల్త్‌పై శ్రద్ధ పెట్టాలి

- విద్యార్థులందరికీ స్క్రినింగ్ జరగాలి
- యాక్షన్ ప్లాన్‌ను రూపొందించుకోవాలి
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన అధికారులు, డీఎంహెచ్‌వో, డీడబ్ల్యూవో, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ వసతి గృహాలు 16, ఎంజేపీలు 8, ఎస్సీ వసతి గృహాలు 17, సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు 5, ఎస్టీ వసతి గృహాలు 10, కేజీబీవీలు 12, మోడల్ పాఠశాలలు 6, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల ఒకటి, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల 3తో మొత్తం 66 విద్యాసంస్థలు ఉన్నాయని తెలిపారు. వీటిలో మొత్తం 12,940 మంది విద్యార్థులు చదువుతున్నారని పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌ను రూపొందించుకోవాలన్నారు. అలాగే స్పెషల్ క్యాంపెయిన్ కింద కంటి పరీక్షలు విద్యార్థులందరికి చేయాలని, అంగన్వాడీ కేంద్రాల చిన్నారుల కోసం పిడియాట్రిషియన్ తో స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల్లో అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించే విధంగా వారిని తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే విద్యార్థులకు మోటివేషన్ తరగతులను ప్రారంభించాలన్నారు. నషా ముక్త్ భారత్, బేటీ బచావో.. బేటీ పడావో కింద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అలాగే ఈ విద్యాసంస్థల్లో కంప్లయింట్ బాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ రెసిడెన్షియల్ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్, తాగునీరు, డ్రైనేజి, విద్యుత్ సమస్య లు లేకుండా చూడాలన్నారు. ప్రతి వసతి గృహాన్ని సంబంధిత అధికారులు సందర్శించి, పర్యవేక్షించాలని, ఆహారం విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, మెనూ ప్రకారంగా రుచికరంగా అందుతుందా లేదా అని చూడాలన్నారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, ఈఈ పీఆర్ శ్రీనివాస్ రావు, ఈఈ మిషన్ భగీరథ శ్రీకాంత్, సంక్షేమ పాఠశాలల అధికారి విక్రమ్,మున్సిపల్ కమిషనర్, డీఎంహెచ్‌వో ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాబితాపై అభ్యంతరాలు ఉంటే చెప్పండి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేదీ లోపు తెలియజేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా రాజకీయ పార్టీలకు తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫెరెన్స్ హాల్‌లో మంగళవారం స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ నెల 7న జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీల్లో ముసాయిదా జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 283 గ్రామ పంచాయతీలు, 2,576 వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 2,576 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12 లోపు తెలుపవచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉదయం 11 గంటలకు ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని, ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా రెడీ అవుతుందన్నారు. వరంగల్ ఖమ్మంనల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం డ్రాఫ్ట్ ఓటరు జాబితా కి సంబందించి.. 2024 నవంబర్ 23 నుండి 2024 డిసెంబర్ 9 వరకు నిర్వహించిన వినతులు, అభ్యంతరాల ప్రక్రియలో భాగంగా జనగాం జిల్లా వ్యాప్తంగా 170 కొత్త ఫారం, 19 దరఖాస్తులు అందాయని, ప్రస్తుతం ఈ దరఖాస్తులను సరిచూసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. తుది ఓటరు జాబితాను డిసెంబర్ 30న ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశం లో డీపీవో స్వరూప, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి భాస్కర్, బీఆర్ఎస్ నుండి రవి, బీజేపీ నుండి విజయ భాస్కర్, సీపీఎం ప్రతినిధి ప్రకాష్, బీఎస్పీ నుండి చంద్రశేఖర్, టీడీపీ నుండి హరికృష్ణ పాల్గొన్నారు.





# 'కమీషన్ల కోసమే రిజర్వాయర్ పనుల ఆలస్యం చేస్తున్నరు'

**పాలకుర్తి, మన చౌరాస్తా :** కమీషన్ల కోసమే పాలకుర్తి రిజర్వాయర్ పనులను ఆలస్యం చేస్తున్నారని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత్ రెడ్డి ఆరోపించారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను ఆయన మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. నిలిచిపోయిన పనులు, నిర్మాణ స్థితిగతులను పరిశీలించి మాట్లాడారు. చెన్నూరు, పాలకుర్తి, ఉప్పుగల్లు రిజర్వాయర్లకు మొదట రూ.370 కోట్లు కేటాయించినప్పటికీ రీ డిజైన్ పేరుతో రూ.420 కోట్లకు పెంచారని అన్నారు. అయినప్పటికీ నేటికీ పనులు పూర్తికాకపోవడం శోచనీయమన్నారు. అసెంబ్లీలో రిజర్వాయర్ల ప్రస్తావన తీసుకొచ్చిన ఎమ్మెల్యే పెరిగిన జీఎస్టీని సాకుగా చూపుతూ రూ.620 కోట్లకు వ్యయాన్ని పెంచాలని డిమాండ్ చేయడం అర్థరహితమన్నారు. 0.5 టీఎంసీల చెన్నూరు, 0.25 టీఎంసీల పాలకుర్తి రిజర్వాయర్లు పూర్తయితే 32 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ప్రచారం చేశారన్నారు. బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కాసులకు కక్కుర్తి పడి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌద రమేష్, శోభనబోయిన శివరాజ్, పాలకుర్తి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కొటేశ్వర్, జిల్లా కార్యదర్శి మోడేపల్లి సోమన్న, జిల్లా అధికారప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, పాలకుర్తి, కొడకండ్ల తొర్రూరు మండలాల అధ్యక్షులు దుంపల సంపత్, పులిగిల్ల ఉపేందర్, పల్లె కుమార్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఐర్నేని రామరావు, మండల ప్రధాన కార్యదర్శి మారంరవి,ఈర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడితేనే విజయం సాధ్యం

**బోథ్, మన చౌరాస్తా :** సోనాల మండల కేంద్రంలోని జడ్పీ సెకండరీ పాఠశాలలో మంగళవారం తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు 40 స్పోర్ట్స్ డ్రెస్సులను మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఎల్ల వేళలా పాఠశాల అభివృద్ధి పనులకు తోడ్పాటు అందిస్తున్నామని, ఎప్పుడు ఏ సమయంలోనైనా తన తోడ్పాటు ఉంటుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ఆటలు, చదువులో రాణించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైతే క్రీడాకారుల మొత్తం ఖర్చు తానే భరిస్తానని హామీ ఇచ్చారు. నూతన మండలాన్ని అందరం కలిసి అభివృద్ధి చేసుకుందామన్నారు. పాఠశాలలో గతంలో హైమస్ లైట్ ను ఏర్పాటు చేశామని, పలు అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఉన్నత విద్యకు తోడ్పాటు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సదానందం, వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అభిలాష్, మ్రుణాల్ గౌడ్, కార్తీక్ రెడ్డి, సుగుణాకర్, సుధీర్ రెడ్డి, ఉదయ్, చిన్నయ్య, సోమన్న, కచ్చకాయల మహేందర్, గౌతం రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఫీజు బకాయిలు చెల్లించాలి

- జనగామ కలెక్టరేట్ బీసీ సంఘం ఆందోళన

**జనగామ, మన చౌరాస్తా :** ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి, జిల్లా అధ్యక్షుడు పందుగా హరీష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు మంగళవారం జనగామ కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్, పి.జి, డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజి కోర్సులు చదివే బీసీ, ఈబీసీ విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలని, ఈ స్కీంను 2008 పెట్టినట్లుగా యథాతథంగా ఆమలు చేయాలన్నారు. కాలేజీ విద్యార్థులకు సంవత్సరానికి రూ.20 వేల స్కాలర్షిప్ మంజూరు చేయాలని, విదేశీ విద్యకు అమెరికా, ఇంగ్లాండ్, కెనడా, అస్ట్రేలియాలో చదివే విద్యార్థులందరికి రూ.20 లక్షల స్టైఫండ్ మంజూరు చేయాలన్నారు. ఈ మేరకు కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నిమ్మల కుమార్, బీసీ సంక్షేమ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిట్టల రజనీకాంత్, పాలకుర్తి బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం ఇంచార్జ్ పసునూరి రంజిత్, బీసీ సంఘం జిల్లా నాయకులు బోళ్ల రాజ్ కుమార్, రఘునాథపల్లి బీసీ యువజన సంఘం అధ్యక్షులు నీల సాంబరాజు, పట్టణ అధ్యక్షులు మారబోయిన శ్రీనివాస్, లింగాలగణపురం మండల ప్రధాన కార్యదర్శి దూసరి శంకర్, జిల్లా నాయకులు దాసరి అజయ్, పిట్టల నవీన్, బండి ఉదయ్, మండల నాయకుడు పిట్టల రాకేష్, యాకన్న, నర్మెట మండల యువజన విభాగం నాయకులు బండి సంజీవులు, భాస్కర్ పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి ఎర్రబెల్లి పాలాభిషేకం

**పాలకుర్తి , మన చౌరాస్తా :** తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రభుత్వంపై విమర్శలు చేశారు. విగ్రహం రూపకల్పన లో అనేక లోపాలు ఉన్నాయని, మహిళలను అవమానించారని వాపోయారు. మంగళవారం దయాకర్ రావు జనగామ జిల్లా పాలకుర్తి మండలం దర్దేపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు.
బతుకమ్మని తీసేసి కాంగ్రెస్ చేతి గుర్తుని పెట్టారని ఎద్దేవా చేశారు. తెలంగాణ పోరాడిన ఉద్యమకారులను సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. ఆనాడు తాము తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేశామన్నారు. కేసీఆర్, తెలంగాణ ఉద్యమకారులు కలిసి పెట్టిన విగ్రహం ఈ తెలంగాణ తల్లి విగ్రహమన్నారు. అలాంటి విగ్రహాన్ని మార్చడం సిగ్గుచేట అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు ఏమయ్యా అని ప్రశ్నించారు.



## సీఎం కప్ క్రీడోత్సవాలు

**పాలకుర్తి , మన చౌరాస్తా :** సీఎం కప్ పాలకుర్తి మండల స్థాయి క్రీడోత్సవాలను డీఆర్డీవో పీడీ వసంత మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ప్రారంభించారు. ఆమెతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పలు పోటీల్లో నైపుణ్యం చూపి విజేతగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేశారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని వసంత అన్నారు. శరీర దృఢత్వం పటిష్టంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ , ఎంపీడీవో రాములు, మండల విద్యాధికారి నరసయ్య, ఆర్ఐ రాకేష్ , శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బోథ్ గురుకుల కళాశాల తనిఖీ



**బోథ్, మన చౌరాస్తా :** స్థానిక బోథ్ బాలికల గురుకుల కళాశాలను మంగళవారం జిల్లా మాధ్యమిక అధికారి సి.రవీందర్ కుమార్ సందర్శించారు. కళాశాలలో గల రికార్డులను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు సమయం దగ్గర పడుతున్న సందర్భంగా విద్యార్థులు ప్రణాళికతో చదవాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షల గురించి సలహాలు సూచనలు తెలియజేశారు. జంబ్లింగ్ విధానంలో జరిగే పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.సంగీత, ఇంటర్మీడియట్ కెమిస్ట్రీ సీనియర్ లెక్చరర్ కె.రవికుమార్, లతా, తేజస్విని, శాలిని, అపర్ణ, సుప్రియ వారి వెంట ఉన్నారు.



# వైష్ణవి హైస్కూల్‌ను తనిఖీ చేసిన అధికారులు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని వైష్ణవి హైస్కూల్‌ను మంగళవారం విద్యాశాఖ అధికారులు తనిఖీ చేశారు. ఇటీవల ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్ వైష్ణవి హై స్కూల్ యాజమాన్యం చేస్తున్న మోసాలపై కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఉన్నతాధికారులు ఆదేశాలతో విద్యాశాఖ అధికారులు స్కూల్‌లో తనిఖీలు నిర్వహించారు. స్కూల్‌పై వచ్చిన ఫిర్యాదులన్నీ నిజమే అని యాజమాన్యం ఒప్పుకున్నట్టు తెలిసింది. అధికారులు తీసుకునే చర్యలకు తాము సిద్ధమని లిఖిత పూర్వకంగా ఇచ్చారు. పాఠశాలకు అధికారులు రాగానే విద్యార్థుల దగ్గర ఉన్న ఐడీ కార్డులను ఉపాధ్యాయులు దాచి పెట్టారని చిన్న పిల్లలు వివరించగా వారి దగ్గర 10 ఐడీ కార్డులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

### తల్లిదండ్రులు మోసపోయారు : అభిగౌడ్

శ్రీచైతన్య పేరుతో నడుస్తున్న పట్టణంలోని వైష్ణవి స్కూల్‌కు ఎలాంటి అనుమతులు లేవని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్ పేర్కొన్నారు. శ్రీచైతన్య పేరుతో తల్లిదండ్రులు మోస పోయి విద్యార్థులను స్కూల్ చేర్పించారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులను వేరే పాఠశాలలో జాయిన్ చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# జిల్లా స్థాయికి ఎంపికైన నాగపురి విద్యార్థులు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండలంలో నాగపురి జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో బుధవారం జరిగిన మండల స్థాయి జీవశాస్త్ర ప్రతిభ పరీక్ష టాలెంట్ టెస్ట్ పోటీల్లో తెలుగు మీడియం నాగపురి విద్యార్థులు డి.పూజిత ప్రథమ బహుమతి, ఎస్.సంధ్య ద్వితీయ బహుమతి పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం ఎస్.కృష్ణమూర్తి, గైడ్ స్వర్ణ కుమార్‌తో పాటు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. ఉపాధ్యాయులు పద్మ, నిరుపమ, అందే విజయ్ కుమార్, మనోజు కుమార్, ప్రకాష్ రెడ్డి, యాదగిరి, మాధవి, కనకలింగం, రాజేశ్వరి, ఉమర్, స్వామి లు పాల్గొన్నారు.

## నేడే అయ్యప్ప మహా పడిపూజ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పాత బీటుబజారు శ్రీరామ నవమి వేదికలో నేడు 'శరణం శబరేశా' భక్త బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 6:15 గలంటకు జరిగే ఈ పూజా కార్యక్రమాన్ని శబరిమలైలో ప్రధాన పూజారిగా పని చేసిన పరమేశ్వరన్ నంబూద్రి తమ స్వహస్తాలతో నిర్వర్తించేందుకు విచ్చేస్తున్నారని తెలిపారు. గాన గంధర్వ కలైమామని బిరుదాంకితులు వీరమని రాజు, వారి తనయుడు అభిషేక్ రాజు భజన కార్యక్రమాలు నిర్వర్తించనున్నారు. భక్తులు సకాలంలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా శరణం శబరీశా భక్త బృందం తరఫున నల్లనాగుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఇందులో శేఖర్ స్వామి, పరకాల శ్రీనివాస్ స్వామి, గుర్రాల బాలరాజు స్వామి, కుసుమ మధుస్వామి, కారంపొడి సత్యనారాయణ స్వామి, సిహెచ్ మాధవ్ కుమార్ స్వామి, కాముని ప్రసాద్ స్వామి, వలబోజు శ్రీనివాస్ స్వామి, దాస ఉపేందర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

Health special

# పిజ్జా, బర్గర్లు లాగిస్తున్నారా?



నేటి కాలంలో అధిక మంది ఫాస్ట్ ఫుడ్ కి అలవాటు పడుతున్నారు. ముఖ్యంగా పిజ్జాలు, బర్గర్లు వేళా పాళా లేకుండా లాగించేవారు మన చుట్టూ చాలా మందే ఉన్నారు. అయితే ఇలాంటి వారికి పరిశోధకులు షాకింగ్ న్యూస్ చెప్పారు. పిజ్జా, బర్గర్లు, మోమోస్ వంటి అనారోగ్యకరమైన ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం వల్ల 50 ఏళ్లు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో జీర్ణ క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తాజా అధ్యయనం వెల్లడిరచింది. ఇటీవల ఆస్ట్రేలియాలోని ఫ్లిండర్స్ యూనివర్సిటీలో రెడ్ మీట్, ప్రాసెస్డ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, షుగర్ డ్రిరక్స్, ఆల్కహాల్ వంటి అనారోగ్యకరమైన ఆహార పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై పరిశోధన నిర్వహించగా, వీటిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ వస్తుందని తేలింది. పిజ్జా, బర్గర్లు, మోమోస్ వంటి ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం వల్ల శరీరంలో మంట పెరుగుతుందని, దీని వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం పెద్దప్రేగు క్యాన్సర్ కేసుల పెరుగుదల 50 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్నవారిలోనే ఎక్కువగా కనిపిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రాసెస్ చేసిన ఆహారం, వేయించిన ఆహారాలు, చక్కెర పానీయాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ఎందుకంటే ఈ ఆహారాలలో కొవ్వు, చక్కెర అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో మంట, క్యాన్సర్ కారకాలను పెంచుతాయి. ఈ ఫాస్ట్ ఫుడ్స్ రసాయనాలు, కృత్రిమ సంకలితాలను కలిగి ఉంటాయి. ఇవి శరీరంలోని జీవక్రియను అసమతుల్యత చేస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కణాలను దెబ్బతీయడం ద్వారా క్యాన్సర్ కణాలను పెంచుతాయి. అటువంటి పరిస్థితిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, కూరగాయలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం, తక్కువ చక్కెర, ఆల్కహాల్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.



# డయాబెటిస్ రోగులు పల్లీలు తింటున్నారా?

వేరుశెనగల్లో ప్రొటీన్, ఫైబర్, అవసరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి.. వాస్తవానికి.. ఇంట్లో ఖాళీగా ఉన్నా.. బోర్ కొడుతున్నా.. టీవీ చూస్తున్నా.. లేదా ప్రయాణంలో ఉన్నప్పుడు.. మనం వేరుశెనగలు తినడానికి ఇష్టపడతాము.. అయితే ఈ సూపర్‌ఫుడ్ డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుందా..? హాని చేస్తుందా..? నిపుణులు ఏం చెబుతున్నారంటే.. మధుమేహం కేసులు పెరుగుతున్నాయి.. లక్షలాది మంది డయాబెటిస్ తో బాధపడుతున్నారు.. ఒకప్పుడు వృద్ధులలో కనిపించే ఈ వ్యాధి .. చిన్న వయస్సు వారిని కూడా వదిలిపెట్టడం లేదు.. ఇలాంటి పరిస్థితుల్లో షుగర్ వ్యాధిగ్రస్తులు ఎప్పుడు ఏం తినాలి.. ఏమి తినకూడదు అనే సందిగ్ధంలో ఉంటారు. ఎందుకంటే ఇందులో చిన్న పొరపాటు జరిగినా రక్తంలో చక్కెర స్థాయి ఒక్కసారిగా పెరిగిపోతుంది. మధుమేహంలో కిడ్నీ వ్యాధి, గుండె జబ్బులు, కంటిచూపు బలహీనపడే ప్రమాదం ఉంది. కొంతమందికి ఈ సంక్లిష్ట వ్యాధి సమయంలో వేరుశెనగలు తినవచ్చా లేదా..? తింటే ఏమవుతుంది అనే ప్రశ్న తలెత్తుతుంది. వేరుశనగల్లో ప్రొటీన్, ఫైబర్, అవసరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి.. వాస్తవానికి.. ఇంట్లో ఖాళీగా ఉన్నా.. బోర్ కొడుతున్నా.. టీవీ చూస్తున్నా.. లేదా ప్రయాణంలో ఉన్నప్పుడు.. మనం వేరుశెనగలు తినడానికి ఇష్టపడతాము.. అయితే ఈ సూపర్‌ఫుడ్ డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుందా..? హాని చేస్తుందా..? డయాబెటిస్ రోగులు వెరుశనగలు తింటే ఏమవుతుందో ఇప్పుడు తెలుసుకోండి.. బ్రిటీష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. ఉదయాన్నే వేరుశెనగ తినడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది. అదనంగా, మెగ్నీషియం వేరుశెనగలో ఉంటుంది.. ఇది డయాబెటిస్‌లో ప్రయోజనకరంగా ఉంటుంది. దీనితో పాటు, డయాబెటిక్ రోగులకు ముఖ్యమైన వేరుశెనగ తినడం వల్ల అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో చూడండి.. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. వేరుశెనగ తినడం వల్ల మన సిరల్లో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.. ఎందుకంటే ఇందులో ఫైబర్, ప్రొటీన్, మోనోశాచురేటెడ్ కొవ్వు ఉంటుంది. డయాబెటిక్ రోగులకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.. కాబట్టి, వారు తప్పనిసరిగా వేరుశెనగ తినాలి.

## గుప్పెడు ఈ గింజలు తింటే చాలు

# గుండె పదిలం..!




శీతాకాలం అంటేనే జలుబు, దగ్గుతో చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. దీంతో పాటు వివిధ రకాల వ్యాధులు చుట్టుముడుతుంటాయి. ఇందుకు ప్రధాన కారణం శరీరంలో ఇమ్యూనిటీ లోపించడమే. అందుకే చలికాలంలో బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి అంటుంటారు ఆరోగ్య నిపుణులు. ఈ సీజన్‌లో బెస్ట్ ఫుడ్ అంటే పిస్తా అని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. చలకాలంలో క్రమం తప్పకుండా పిస్తా తినడం వల్ల ఊహించని అద్భుతమైన ప్రయోజనాలు పొందుతారని అంటున్నారు. అవేంటో చూద్దాం రండి..! పిస్తాలో విటమిన్ సి, విటమిన్ ఎ, ఐరన్, కాల్షియం, ప్రొటీన్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలు ఉంటాయి. పిస్తాలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ బయటకు పంపి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. పిస్తా పప్పు తినడం వల్ల మీ చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు, కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి.పిస్తాలో విటమిన్ సి, విటమిన్ ఎ, ఐరన్, కాల్షియం, ప్రొటీన్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలు ఉంటాయి. పిస్తాలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ బయటకు పంపి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. పిస్తా పప్పు తినడం వల్ల మీ చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు, కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. పిస్తాపప్పులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ప్రతిరోజూ తినడం వల్ల మీ ఇమ్యూనిటీ బలంగా ఉంటుంది. పిస్తాపప్పులో బయోటిన్ పుష్కలంగా లభిస్తుంది. ఇది జుట్టు రాలడం, చుండ్రు, పొడిబారడం వంటి అనేక సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడుతుంది. పీచు, నీరు పుష్కలంగా ఉండే పిస్తా పప్పు తినడం వల్ల పొట్ట చాలా కాలం పాటు నిండుగా ఉంటుంది. దీని కారణంగా బరువు తగ్గుతారు. ఆరోగ్యవంతమైన వయోజన వ్యక్తి రోజూ కనీసం 4 నుంచి 4 పిస్తాపప్పులు తినడం మంచిది. వీటి కంటే ఎక్కువగా తినకూడదు. ఇందులో హెల్తీ కొలాజెన్ ఉంటుంది. తగిన మోతాదులో తీసుకుంటూ ఆరోగ్యంతో పాటు అందానికి కూడా మేలు చేస్తుంది. పిస్తాలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. దీంతో బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో ఫెనోలిక్ కాంపౌండ్, కెరోటినాయిడ్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.

# సైబర్ నేర సామ్రాజ్యంపై ఫతే పోరాటం

**మన చౌరాస్తా, సినిమా :** సోనూసూద్ నటిస్తూ, రచన- దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ఫతే'. ఆయన దర్శకత్వంలో వస్తున్న తొలి చిత్రం కావడంతో పాటు, ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఆ అంచనాలను రెట్టింపు చేస్తూ, ఈ చిత్ర టీజర్ విడుదలైంది. ఈ సందర్భంగా సోనూసూద్ మాట్లాడుతూ, 'ఎన్నో సంవత్సరాలుగా ప్రేక్షకుల నుండి నేను అందుకున్న ప్రేమ అసాధారణమైనది. ఇప్పుడు ఈ చిత్ర టీజర్‌తో మరోసారి ప్రేక్షకుల నుండి వెల కట్టలేని ప్రేమను చూస్తున్నాను. ఈ చిత్రం నాకు చాలా ప్రత్యేకమైనది. ఇది దర్శకుడిగా నా అరంగేట్రం మాత్రమే కాదు. మనలో చాలా మంది తక్కువగా అంచనా వేసే భయంకరమైన ముప్పు అయినటువంటి సైబర్ ప్రపంచంలోని అదృశ్య, చీకటి శక్తులకు వ్యతిరేకంగా ఇది ఒక వాయిస్. రియల్‌కి, వర్చువల్‌కి మధ్య జరిగే ఆసక్తికర ఆటను, సీట్ ఎడ్జ్‌లో కూర్చుని చూసేలా చేసే యాక్షన్ థ్రిల్లర్ ఇది. మనలో చాలా మంది చూడని యుద్ధాలను ధైర్యంగా ఎదుర్కొనే హీరోలందరి కోసం ఈ చిత్రం చేశాను' అని అన్నారు. జాక్వెలిన్ ఫెర్నాండెజ్, విజరు రాజ్, నసీరుద్దీన్ షా ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియోస్, శక్తి సాగర్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై సోనాలి సూద్, ఉమేష్ కెఆర్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం జనవరి 10న రిలీజ్ కానుంది.







# రిత్విక్ గౌడ్‌ను ఆశీర్వదించిన మాజీ మంత్రులు



**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం వడ్డిచర్లలోని బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ తమ్ముడు బబ్బూరి నాగరాజు–మమత కుమారుడు రిత్విక్ గౌడ్ మొదటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వడ్డిచర్లలోని నక్షత్ర గార్డెన్స్ లో జరిగిన ఈ వేడుకల్లో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, డాక్టర్ తాటికొండ రాజయ్య, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మరావు గౌడ్, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై చిన్నారి ఆశీర్వదించారు.



## సమీకృత భవనాలు
# వెంటనే పూర్తి చేయాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండల కేంద్రంలో సమీకృత భవన నిర్మాణ పనులు గత ఆరు నెలల నుంచి నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చేర్యాల పట్టణ కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో సమీకృత భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట్ మావో మాట్లాడుతూ గత ప్రభుత్వం చేర్యాల ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ భవనాన్ని ప్రారంభించిందని, నేటికి ఆరు సంవత్సరాలు దాటిన నిర్మాణ పనులు పూర్తి కాకుండా నిలిచిపోయాయని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గత ప్రభుత్వం లాగానే వ్యవరిస్తుందని అన్నారు. ప్రభుత్వాల అశ్రద్ధ వల్ల పనులలో ఏ మాత్రం నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, పనులు పూర్తికాకముందే బిల్డింగ్ గోడలు బీటలు వారాయన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల మీద అభిమానం ఉంటే ఈ ప్రాంత ఇంచార్జ్ మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ గౌడ్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పార్టీ కార్యకర్తలు ప్రభాకర్, బోయిని మల్లేశం, ఇప్పకాయల శోభ, రామచంద్రం, చందు, రవీందర్, భాస్కర్, డానియల్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



## 'ఇన్ స్పైర్'తో శాస్త్రీయ జ్ఞానం
# పెంపొందుతుంది

**– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ సమీపంలోని సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు వేడుకల్లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని విజ్ఞానవంతులైన శ్రీనివాస రామానుజన్, సీవీ రామన్, అబ్దుల్ కలాం చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఇన్‌స్పైర్ మనక్, జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన రెండూ ఒకేసారి నిర్వహించామన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల ప్రదర్శనలు రాష్ట్ర స్థాయికి వెళతాయన్నారు. ఈ సందర్భంగా ముగింపు వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. అనంతరం ఇన్ స్పైర్, వైజ్ఞానిక ప్రదర్శనలో సమాజానికి ఉపయోగపడే శాస్త్రీయ నైపుణ్యం కలిగిన ప్రదర్శనలను ఎంపిక చేసి, విజేత విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు మొమెంటోలను అందజేశారు.

కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ మారియా జోసెఫ్, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఉపేందర్, డీసీఈబీ సెక్రటరీ చంద్రభాను, మండల విద్యాధికారులు రాజేందర్, పి. నర్సయ్య రఘునందన్ రెడ్డి, కళావతి, జానకి దేవి, జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు తోట రాజు, బి. శ్రీనివాస్, నరసింహ రావు, శ్రీకాంత్ రెడ్డి, ఏపీఓ శ్రీధర్, డీసీఈబీ సహాయ కార్యదర్శి రామరాజు, ప్రధానోపాధ్యాయులు పి. రమేష్, మల్లికార్జున్, శోభన్ బాబు, రాజేందర్, రమేష్ బాబు, ప్రకాశం, శోభన్ రెడ్డి, మాధ్రెడ్డి, మనోజ్ కుమార్, కిరణ్, సంగీత మాధురి, హరిప్రసాద్, రామచందర్ రావు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తల్లి వద్దు..
# తెలంగాణ తల్లి ముద్దు..

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** తెలంగాణ తల్లిని కాంగ్రెస్ పార్టీ తల్లిగా మార్చారని, తెలంగాణ తల్లి విగ్రహం ముద్దు అని బీఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బచ్చన్నపేట తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి , పీఏ సీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మండల పార్టీ అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌ది పాలన కాదు పీడనలా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి మల్లారెడ్డి , కోండి వెంకట్ రెడ్డి, దూడల కనకయ్య గౌడ్, మహేందర్ రెడ్డి , గందమల్ల నరేందర్, అజీమ్, గోపిరెడ్డి , కర్ణాల వేణు , మునిని రాజ్ గౌడ్ , జావిద్ , కైసర్, పలువురు పాల్గొన్నారు.

## టీజీయూఈఈ జిల్లా మహాసభలను
# జయప్రదం చేయండి

**చేర్యాల, మన చౌరాస్తా :** కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం సిఐటియు అనుబంధ సంస్థ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 14న సిద్ధిపేట జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా నాలుగో మహాసభలను చేయాలని ఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు చంద్రారెడ్డి కోరారు.చేర్యాల మండల కేంద్రంలోడివిజన్ మహాసభ మంగళవారం యూనియన్ నాయకుడు రాములు అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమానికి చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఈ మహాసభలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఉద్యమ పోరాటాల కార్యాచరణ, ప్రణాళిక రూపొందిస్తామన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటం మధు, రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ గుంటుపల్లి సధాకర్, జిల్లా అధ్యక్షులు ర్యాకం అశోక్, నాయకులు భగవాన్ రెడ్డి భూపతి రాజు , నర్సింలు శ్రీధర్, చందు, వైదేవి పాల్గొన్నారు.




# పాఠశాలకు మైక్ సెట్ అందజేత

**బోథ్, మన చౌరాస్తా :** బోథ్ పాఠశాలకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాంజలి పథకంలో భాగంగా విద్యాధన్ ఆర్గనైజేషన్ ట్రస్ట్ హైదరాబాద్ వారు విద్యార్థుల కోసం మైక్ సెట్ , ఐదు గ్రీన్ చాక్ బోర్డులను అందించారు. వీటిని ఆర్గనైజేషన్ ట్రస్ట్ కోఆర్డినేటర్ మనోహర్ యాదవ్ మంగళవారం స్కూల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే గ్రామీణ విద్యార్థుల కోసం, పాఠశాలకు అవసరమయ్యే సామాగ్రిని తమ ట్రస్ట్ ద్వారా ప్రతీ సంవత్సరం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు . ప్రధానోపాధ్యాయులు దీకొండ సత్యనారాయణ, బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదివే విద్యార్థుల కోసం ఈ ట్రస్టు ద్వారా ఉచితంగా అవసరమయ్యే సామాగ్రిని అందజేయడం చాలా గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరి సతీష్ కుమార్, అనసూయ, సవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# డివిజన్ సాధనకు మంత్రులను కలుస్తాం

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం త్వరలో మంత్రుల బృందాన్ని కలుస్తామని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు. మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో అందె బీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఈ ప్రాంత రాజకీయ ఆర్థిక భౌగోళిక పరిస్థితులపై త్వరలో రాష్ట్ర మంత్రుల బృందాన్ని కలిసి వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. సమావేశంలో జేఏసీ ప్రతినిధులు ఆగంరెడ్డి, గిరి కొండల్ రెడ్డి, అందె అశోక్, సత్యనారాయణ, భిక్షపతి, పాకాల ఇసాక్, లింగమూర్తి పాల్గొన్నారు.

# Varsha

## Digitals




మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు.. నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును.. వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**

**9676 400 812**